# ముందుమాట

భారత దేశంలో వివాహం వేదయుక్తమైన ఒక గొప్ప ఆచారం. ఆనాటి ఋషులు దూర దృష్టితో యెచించి మానవజీవన విధానాన్ని క్రమబద్ధీకరించి వ్యక్తి, సంస్కారము, సమాజము, దేశము, ప్రపంచము, ప్రకృతి, పరమాత్మ అంతరార్థాలను అనుభవించి ఎల్లకాలమునకు ఏర్పాటుచేసిన గొప్ప వ్యవస్థ వివాహ బంధం. వివాహం భారతీయులకు ఏడు జన్మముల ఋణానుబంధ రూపమును కలిపే ఒక గొప్ప ప్రక్రియ. జీవితాంతం ఆత్మీయంగా, అనురాగంగా, ఆరోగ్యంతో, ఆనందంగా ఉండే ఒక జ్ఞానముక్తి మార్గము వివాహం.

**"ధర్మార్థ కామా మోక్షాణామ్"** అన్న చతుర్విద ఫల పురుషార్థా ఆంతర్యాన్ని సమాజమునకు తెలియజెసేది వివాహము. ఈ వివాహ ప్రక్రియ వధూవరులు ఏవిధంగా ఆనందంగా జీవిస్తూ, అబివృద్ధి చెందుతూ సమాజ శ్రేయస్సుకు సేవచేస్తూ, విలువలతో విశ్వాన్ని సంరక్షిస్తూ జీవించవచ్చో ఈ వివాహ ప్రక్రియతో మహర్షులు పఠిష్టంగా పొందుపరిచారు.

ప్రపంచంలోనే హిందూ వివాహ ప్రాశస్త్యము అసమానమైనది. దీని జీవన విధానము వ్యక్తుల సమాజము యొక్క నమ్మకంపై నడవడికపై ఆధారపడియుండును. వధూవరులు లక్ష్మినారాయణ స్వరూపులై వివాహమాడెదరు. వివాహం చేయు పురోహితుడు బ్రహ్మగా మారును. వచ్చిన అతిథులందరు 33 కోట్ల దేవతా స్వరూపులు ఆశీర్వదించెదరు. కానీ ఈ నాటి సమాజంలో ఈ వివాహము కొంతవరకు ఆచరిస్తున్నాము కానీ అర్థమేదో తెలియదు. అందువలన **బ్రహ్మశ్రీ వెంకటరమణ** శాస్త్రిగారి (వీరంపాలెం ప॥గోదావరి) ఆధ్యాయన సారమును **డా॥ బండి పార్థసారధి రెడ్డి**- కళావతీల ఏకైక పుత్రరత్నము చి॥ వంశీకృష్ణ మరియు చి॥ల॥సౌ॥...... ల వివాహ సంధర్భమున **"వివాహ బంధం"** అను ఈ చిరు పుస్తకము వివాహము మంత్రార్థములు, తత్వరహస్యాలు అందించుచున్నాము. మా ఆత్మీయ అథితులుగా మా ఆథిత్యాన్ని స్వీకరించి నూతన వధూవరులను ఆశీర్వదించండి! భారతీయ వారసులుగా భారతదేశ స్వరూపాన్ని మార్చే నేటి భారత పౌరులకు ఈ ఆచారాన్ని అందించండి. వారసత్వాన్ని నిలబెట్టండి.

**"వివాహ బంధం"**

**అధ్యయన సారం: బ్రహ్మశ్రీ వెంకటరమణ శాస్త్రిగారు**

<u>సంకలనం</u>

**ప్రొ॥ యస్.బి. సుదర్శన్ ఆచార్యులు, Ph.d.** (మానవ విలువలు)

అంకితం: శ్రీమతి & శ్రీ. కళావతి, డా॥ బండి పార్థసారథి రెడ్డి గార్ల ఏకైక పుత్రుడు

చి॥ వంశీ కృష్ణ మరియు చి॥ల॥సౌ............ల వివాహ సంధర్భమున

ప్రథమ ముద్రణ -06-06-2010

ప్రతులకు , ఇతర వివరములకు

**లీడ్ ఇండియా 2020 ఫౌండేషన్ (కమాండ్ సెంటర్)**

ఒయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, రాయిదుర్గం, హైదరాబాద్ -500 008

**హెల్ప్ లైన్:** 9247444521, **ఈమేల్:** **info.leadindia2020@gmail.com**

**వెబ్ సైట్:** **www.leadindia2020.org**

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | వధూవరుల నిర్ణయం............... | 1-2 |
| 2. | ఎదురు సన్నహాలు- పాణీగ్రహణం.... | 2-3 |
| 3. | వరపూజ.................................. | 4-5 |
| 4. | గౌరిపూజ................................ | 6-7 |
| 5. | కన్యాదానం............................. | 8-9 |
| 6. | శుభముహూర్తం...................... | 10-11 |
| 7. | మాంగళ్యధారణ....................... | 12-13 |
| 8. | తలంబ్రాలు.......................... | 14-15 |
| 9. | పుష్పగుచ్ఛము...................... | 16-17 |
| 10. | బ్రహ్మ ముళ్ళు...................... | 18-19 |
| 11. | సప్తపది.............................. | 20-21 |
| 12. | అరుంధతీ నక్షత్ర దర్శనం... | 22-23 |
| 13. | విందు.............................. | 24-25 |
| 14. | అప్పగింతలు...................... | 26-27 |



# 1. వధూవరుల నిర్ణయం

**జోతిష్య శాస్త్రము ఆధరముగా** ఈ వధువుకి ఈ వరుడు సరిజోడు ఈ వరుడు కి ఈ వధువు సరిజోడు. అని నిర్ణయించడానికి వారి జన్మ నక్షత్రము, కాలము, పేరు, తదితర వివరములను బట్టి వధువు, వరుల భవిష్యత్ వైవాహిక జీవిత విధానాలను వివాహానికి ముందే తెలుసుకంటాము. జ్యోతిష్యశాస్త్ర ప్రమాణంగా వధూవరులు దేవగణమా! మనుష్యగణమా! రాక్షసగణమా! అని విశ్లేషించి, ఇందులో స్త్రీ గణాన్ని ప్రధానంగా తీసుకొని నిర్ణయించడం జరుగుతుంది.

వధువు దేవగణమైతే వరుడు ఎలాంటి గణమైన సరిపోతుంది.

వధువు రాక్షాసగణము అయితే వరుడు మనుష్యగణమై ఉండరాదు. రాక్షాస గణము, దేవగణమైయుంటే జీవితము అన్యోన్యముగా కొనసాగును.

**వయస్సు ఆధారముగా** స్త్రీలకు, పురుషులుకన్నా ఆలోచనలు 8 రెట్లు, ఓర్పులో, క్షమాసంపత్తిలో 16 రెట్లు ఎక్కువ. అందుకే వధూవు వరులకు మధ్య 3 యేళ్ళు వ్యత్యాసం ఉండాలి. స్త్రీలు 18 సం॥లు పురుషులు 21 సం॥లకు వివాహమునకు చట్టరీత్యాకాక, మానసిక శాస్త్రరీత్యా కూడా. వివాహసంసారిక జీవితము సాగించుటకు కావలసిన విచక్షణ, వివేకము, లోకజ్ఞానము కలుగును.

**ఎత్తు ఆధారముగా** వధూవరుల ఎత్తు తగ్గులకు కూడా బలమైన కారణముంది. స్త్రీ పురుషులిద్దరూ ఆలింగనం చేసుకున్నప్పుడు స్త్రీ యొక్క కుడి చెవి పురుషుని హృదయ భాగానికి తాకాలి. స్త్రీ యొక్క స్థానం పురుషుని హృదయ భాగంలో ఉంటుంది. కాబట్టి కంటితో చూడలేనివి మనస్సుతో వినలేనివి, చెవితో వింటుందని భావన.



“శోమో దద ద్గంధర్వాయ గంధర్వో దద దగ్నయే

రయించపుత్రాగ్ శ్చాదా దగ్ని మథో ఇమామ్”

# 2. ఎదురు సన్నహాలు - పాణీగ్రహణం

హిందూ వివాహ సాంప్రదాయంలో పెళ్ళి అనేది ఐదురోజుల పండుగ, 16రోజుల వేడుక. ఈ వేడుకలో ఈ వివాహం జరిపించే వధువు పెళ్ళి పెద్దలు వరున్ని అతని తల్లిదండ్రులను బంధువులను స్నేహితులను ఆత్మీయంగా, ఆప్యాయతతో అనురాగంగా గౌరవించడం ఆచారం. ఈ ఆచారం ప్రకారం ఎండనకా, వాననకా, భారమనకా వచ్చిన బంధువులను ప్రసన్న పరుచుటకొరకు గంధము, అత్తరు, పసుపు, కుంకుమ ఇతర సుగంధ ద్రవ్యాలుచల్లి మంగళహారతులతో ఎదురుగావెళ్ళి స్వాగతం పలుకుతారు. రంగులు, పన్నీరు, సుగంధద్రవ్యాలతో వసంతాలు ఆడుకుంటారు. ఆ తరువాత పెండ్లి బృందమును విడిది చేస్తారు.

అలసట తీర్చుటకు శాంతింప చేయుటకు బెల్లం మిరియాలు యాలుకలుతో చల్లని పానకం తయారుచేసి అందిస్తారు. ఈ పానకం 5 రోజుల పెళ్ళి వంటకాలను తినుటకు ఆకలిని పెంచి, అజీర్ణం కాకుండా చూస్తుంది.

__బెల్లము:-__ పెళ్ళిలో నూనె, నెయ్యి కొవ్వు పదార్థాలతో చేసిన వంటకాలు కడుపులో జటరాగ్నితో మళ్లీ వండ బడతాయి. ఇందులో కాలేయము ప్రధాన మైన పాత్రపోషిస్తుంది. కాలేయము ఆరోగ్యంగా ఉన్నంత వరకు మనిషి ఆరోగ్యంగా ఉంటాడు. ఇట్టి కాలేయానికి సర్జరి లేదు. ఆకాలేయానికి ఆరోగ్యానిచ్చేది బెల్లము, బెల్లము ముఖములో వర్చెస్ ఆనందాతిరేఖలను కూడా తీర్చిదిద్దుతుంది, ఇది శక్తిని జీవదాతువులను ఇస్తుంది.

__మిరియాలు__ :- మిరియాలు కడుపులో అగ్నిని పుట్టిస్తాయి. అమ్లము జనింపజేస్తాయి.

__యాలుకలు( ఇలాచి):-__ స్వశక్తిని పెంచుతుంది. అన్న వాహికలో ఖాలిని ఏర్పరుస్తుంది. ఇవన్నీ ఉదరంలో (కడుపులో) తేనిపులు కలిగించి వాయు ఒత్తిడిలేకుండా ఉల్లాసాన్ని ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే అయ్యప్పస్వామి ప్రసాదంలో బెల్లము బియ్యము, శ్రీరామ నవమిరోజు కూడా ఈ పానకం ఇవ్వడం ఈనాటికి ఆనవాయితి. అతిధి దేవోభవ: అనే ఆచారాన్ని పాటిస్తూ అతిధులందరిని గౌరవిస్తూ వారందరి ఆరోగ్యానికి, ఆనందానికి ఆచరించే ఆనవాయితే ఈ ఎదురుకోలు వరుడుని గౌరవించి ప్రసన్నుని చేసుకొనుటకు బావమరిది చల్లని నీళ్ళతో కాళ్ళు కడగటం మధురాన్ని ఆశ్వాదించుట కొరకు బెల్లాన్ని నోటిలో పెట్టడం సాంప్రదాయం. చల్లని నీళ్ళతో కాళ్ళు కడిగినప్పుడు నఖసికాంతము పాదాల దగ్గరనుండి సాహస్రారము వరకు 72 వేల నాడులు చల్లబడి, మానసిక ఆనందము ఉల్లాసమును ప్రేరేపించబడును.





వివాహాలు బ్రహ్మలోకంలో జరుగుతాయంటారు?

# 3. వరపూజ

**వివాహ వేదిక :-** ఈ వేదికను నూతన వధువరుల మనస్సును రంజింప జేసే విధంగా కొబ్బరి ఆకులతో, పూల మాలలతో అందంగా అలంకరిస్తారు. సుగంధ ద్రవ్యములతో వేదికను పరిమళ భరితంగా తయారుచేస్తారు. ఈ వేదిక మీదికి వరున్నీ తీసుకుని వచ్చి కూర్చుండ బెట్టి బాసింగము కడతారు, దీనినే వరపూజ అంటారు. ఈ కార్యక్రమములో వరున్నీ నారాయణునిగా భావించి వేదికపై లక్ష్మీ స్వరూపమైన ధాన్యాన్ని, దానిపై పీఠను తెల్లని వస్త్రము మెత్తని సుఖాసనము పై కూర్చుండ బెట్టి, చేతికి గంధం రాసి, పన్నీరు చల్లెదరు.

**బాసింగం :-**

కుడినాసికారంధ్రం ద్వారా తీసుకునే గాలిని సూర్యనాడి(ఇడ), ఎడమనాసికరంధ్రం ద్వారా తీసుకునే గాలిని చంద్రనాడి (పింగళనాడి) ఈ రెండింటి సంఘమయే భృకుటి లేదా భ్రూమద్యం అంటాము. మహర్షులు దీనిని దివ్యచక్షువు'' అనికూడా అనిదెరు. ఇది త్రివేణి సంఘశక్తి మరియు జ్ఞానప్రకాశ స్థానము. ఇచ్చట నుండి శక్తి బయటకు పోకుండా నాడులను చల్లగా ఉంచుటకు పసుపు కొమ్ము మామిడాకు సువర్ణముతో చేసిన భాసింగమును భృకుటిపై కట్టెదరు ఎందుకనగా వధూవరులు సాక్షాత్ లక్ష్మీనారాయణ స్వరూపులు గనుక.

తివాచి ఎందుకు పరుస్తారంటే సుఖముగా కూర్చోడానికి అయితే స్త్రీముక్కుకి బంగారు ముక్కెర ఎందుకు పెడతారు అంటే పీల్చేటటువంటి గాలికూడా పవిత్రంగా ఉండాలి. వివాహం కానటువంటి కుర్రాడు కళ్లెం లేని గుర్రం లాంటివాడు. అందుకే సువాసనను వెదజల్లే సుగంధ ద్రవ్యములు రాసి వరుడుగా సిద్ధం చేస్తారు.


BOSCH
Castrol
UP
ALTO
FRAGILE

# 4. గౌరిపూజ

ఏ సమయంలోనైన గౌరిపూజ ఉమామహేశ్వరుల పూజ తప్పనిసరి అవసరము గౌరిదేవీ భర్తలో సగభాగం శక్తిని తెచ్చుకుంది గౌరి పూజతోనే నాకు వివాహంలో ప్రమాణం చేశారు కదా! మరి ఎందుకు నాకు అన్నింటా సగభాగం ఇవ్వరు అని వధువు భర్తను ప్రశ్నించే హక్కుని కూడా గౌరిపూజతోనే పొందుతుంది. ఇందు గౌరీ పూజకు సంభందించి ఒక కథను మనం గమనించినట్లతే పూర్వము భృంగిరెడ్డి అనే భక్తుడు పార్వతి దేవిని మరిచి శివుడికి మాత్రం పూజచేసేవాడు. పార్వతి దేవికి కోపం వచ్చి శివుడిని అడుగుతుంది. ఏమిటి ఆ భక్తుడు నిన్నొకడినే కొలుస్తున్నాడు నేను మీలో సగభాగం కదా నాకెందుకు పూజ చేయడం లేదు అని అడుగుతుంది. అప్పుడు శివుడు దేవి అతనికి మరుజన్మ అవసరం లేదు మోక్షం కూడా కోరుకోవడం లేదు. అందుకే నన్నుఒక్కడినే కొలుస్తున్నాడు. తప్పునాదేలా అవుతుంది అనిసమాధానం చెబుతాడు. అప్పుడు మీలో సగభాగం దక్కనప్పుడు నేనెందుకు? అని పార్వతిదేవి హిమాలయాలకు వెళ్లి కేదారేశ్వర వ్రతం చేసి గౌరిపూజ చేస్తుంది. కాబట్టే శివుడు అర్థనారీశ్వరుడిగా మారురినాడు. అందుకే వివాహంలో గౌరిపూజ చాలా ప్రధానమైనది. త్రికోణా ఆకారంలో ఉన్నరాయికి కుంకుమ పూసి పంచామృతాలతో పూజచేసి భర్తలో సగం హక్కులు పొందడానికి వధువు గౌరిపూజ చేస్తుంది. ఋతువులకు ఆదిగురువైన వశిష్టుని ఆశీస్సులు పొందుతుంది. పరమేశ్వరుడి దగ్గరినుండి ఏ విధముగా నీవు సగం హక్కులు పొందావో అదే విధంగా నేను కూడా ఇతని నుండి సగం హక్కులు పొందాలి. అందుకే నేను ముందుగా నిన్నే కొలుస్తున్నాను అని పార్వతిదేవిని కొలుస్తుంది. వధువు గౌరిపూజలో అత్తవారు అమ్మాయికి నూతన వస్త్రాలు ఇచ్చి, బంగారు ఆభరణాలతో అలంకరింపజేసి పెళ్ళి మండపానిక తీసుకువస్తారు. **పురానాలలో దేవతలు గౌరిపూజ ఎందుకు చేసారు?**

**<u>లక్ష్మీదేవి విష్ణువు</u>** పాదసేవ చేసే అవకాశం కోసం లక్ష్మీదేవి విష్ణువు కాళ్ళు వొత్తుతుంటే విష్ణువు ముఖంలో కనిపించే ఆనందం చూచే మహాభాగ్యం పొందుతుంది.

**<u>పార్వతిదేవి పరమేశ్వరుడి కోనం</u>** పరమశివుడు దగ్గరి నుండి సగం హక్కులు పొందడానికే పార్వతిదేవి శివున్ని మెప్పించి శివుడు అర్ధనారీశ్వరుడిగా మారుతాడు.

**<u>బ్రహ్మదేవుడికి-నరన్వతి</u>** వయస్సులో ఎంతో తేడా ఉన్నప్పటికి కూడా నేను పొందే ఆనందంలో తేడా ఉండవద్దని సరస్వతిదేవి అందరికి ఆదర్శంగా పిలుస్తుంది.

**<u>ఇంద్రుడి కోనం నచిదేవి</u>** కుష్టువ్యాది వచ్చిన భర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటూ భర్తకు తోడునీడగా నిలుసూంది. వశిష్టుడు భాదకులోనై చేసిన తప్పును క్షమించి జీవిత పరమార్థాన్ని తెలియజేసింది అరుంధతీ. ఇలా దేవత మూర్తుల యొక్క దాంపత్య జీవితం ఏ విధంగా సాగిందో అలాగే నా దాంపత్యం కూడా సుఖ:ముగా సాగేలా చూడమని వధువు గౌరిపూజ చేస్తుంది. వివాహ సమయంలో ఒకసారి గౌరిపూజ చేసిన వధువు బంగారంతో సమానం అందుకే నేలపై నడిపించకుండా మేనమామలు బుట్టలో కూర్చోబెట్టుకొని పెళ్లిమండపానికి తీసుకెళతారు. అమ్మాయి యొక్క తండ్రి వివాహ సమయంలో అబ్బాయిని అడుగుతాడు దర్మేచా, ఆర్థేచా, మోక్షేచా, కామేచా నాతిచరామి అని అప్పుడు వరుడు ‘‘ధర్మార్థకామములలోన ఏనాడు నీతోడు విడిచిపోను ఇక నిండునూరేళ్ళు నీ నీడనై నిలిచి కాపాడుతాను అని ప్రమాణం చేస్తాడు వరుడు.



“కన్యాంకనక సంపన్నాం కనకా భరుణైర్యుతామ్
దాస్యామి విష్ణవే తుభ్యం బ్రహ్మలోక జిగీయా”

# 5. కన్యాదానం

హిందూ వివాహ సాంప్రదాయం లో కన్యాదానం అతి ప్రధానమైనది. కన్యాదానం చేయడం 100 యజ్ఞాలతో సమానం. కన్యాదానం ద్వారా వధువుని వరుడు పూర్తిగా సొంతం చేసుకోవటం జరుగుతుంది. కన్యాదానం తర్వాత అమ్మాయి మహా సాధ్విగా మారుతుంది. అన్ని శుభకార్యాలకు వెళ్లే అర్హతను స్త్రీ పొందేది కన్యాదానం తోనే తర్వాత మాత్రమే. పురుషుడు ఏ యాగం చేయలన్నా ఏ కార్యం నిర్వహించాలన్నా తను భార్యని కన్యాదానంగా స్వీకరించి ఉండాలి. కన్యాదానం పొందినప్పటినుండి పురుషుడికి కూడా చాలా భాద్యతలు వస్తాయి. భర్తగా, తండ్రిగా తాతగా మారే అన్ని మార్పులు కన్యాదానం తర్వాతే జరుగుతాయి. కన్యను దానంగా స్వీకరించకుండా ఒక్కటయ్యే వివాహాలకు విలువ ఉండదు. వీరు ఏ కార్యానికి అర్హులు కాదు. పాశ్చాత్య దేశాల వివాహం ఏ కార్యానికి కూడా పనికి రాదు. అందుకే భారతీయ వివాహ వ్యవస్థను ప్రపంచదేశాలు కూడా గుర్తించాయి. ఈ అమ్మాయి నీది అని వధువు తండ్రి వరుడికి కన్యాదానం చేయడం వలన వరుడికి ఆ సమయం నుండి ఆమెను రక్షించుకునే భాద్యత వస్తుంది. కన్యను స్వాధీనం చేసుకోవడమే కన్యాదానం. యజ్ఞం చేయాలంటే కన్యదానం చేయబడిన అమ్మాయి మాత్రమే అర్హురాలు. కన్యాధాన మహోత్సవంలో గుమ్మడికాయ, కొబ్బరికాయ, గంధం చెక్క అందిస్తారు.

**గుమ్మడికాయ-** సంతానానికి గుర్తు , **కొబ్బరికాయ -** ఐశ్వర్యానికి గుర్తు, **గంధం చెక్క-** సుగంధానికి గుర్తు.

వైవాహిక జీవితంలో కన్యాదానం అనే ఘట్ట ప్రధానమైనది.అందులో ఒకభాగం కాళ్ళుకడగటం.

**కాళ్ళు కడగటం**

పురుషునికి మొట్టమొదటి సారి పసుపురాసేది ఈ కార్యక్రమంలోనే. అత్తగారు నీళ్ళుపోస్తుంటే మామగారు వరుడి కాళ్లను కడుగుతుంటాడు. పసుపు రాసి పారాణి ఆరకుండా 16 రోజులు ఆ పసుపు యొక్క శక్తి పాదాలకు ఉంటుందని భావన. పసుపుని ముద్దగా చేసి గణపతి దగ్గర పెట్టి గణపతి పూజచేస్తారు.



"ధ్రువస్త ఇతి మన్త్రేణ సుముహూర్తే గరుం వధూ వరమోం శిరసి సజీర గుడంనిక్షిపేత్"

"ఓం ధ్రువస్తేరాజా వరుణో ధ్రువం దేవో బృహస్పతిం ధ్రువస్త ఇన్ద్రశ్చాగ్నిశ్చ రాష్ట్రంధారయతాంధ్రువమ్ !

ధర్మేచ, కామేచ, అర్థేచా, మోక్షేచా, నాతిచరామి, నాతి చరితవ్యం"

# ౬. శుభముహూర్తం

శుభప్రదమైన దైవిక సమయం. వధూవరుల వైవాహిక జీవితం విశ్వామోదంతో అరుదుగుగా లభించే నవగ్రహముల దైవశక్తి ప్రసరణ సమయం అనగా 48ని॥ కాలం ఈ మూహూర్తాన్నే "నిరీక్షణ" అనికూడా పిలుస్తారు. కాలము భగవంతుడు ఈ సృష్టిని నడిపిస్తున్నది కాలచక్రము ద్వారా నడుపుచున్నాడు. ఈ కాలమంలో భాగంగా ఎప్పుడు ఏ వేళా ఎవరు ఎవరిని చూస్తారో ఆ చూపుల ద్వారా ఆవ్యక్తుల మధ్య ఒక భావాన్ని కలిగిస్తుంది. ఆవ్యక్తుల మధ్య ఏర్పడే భావ బందాలకు మూలమవుతుంది. ఈ చూసిన వేళలో కలిగే ఆకర్షణ వికర్షణ చూపులు 127 రకాలు. అంగ శాస్త్రం ప్రకారం భావాన్ని కళ్ళు వ్యక్తం చేస్తాయి.

**ఉదా॥** కామం చూపు, క్రూరమైన చూపు, భీతిచూపు, తీక్షణ చూపు, కొంటె చూపు ఈ విధంగా 127 రకాలు. స్త్రీలను ఎవరు తీక్షణంగా చూడలేరు కారణం వారిచూపులలో పురుషులకంటే 132 రేట్ల ఆపారమైన శక్తి ఉండును ఈ చూపులు 127 రకాలు.

వివాహ సందర్భంలో వధూవరులకు ప్రేమా వాత్సల్యం మాత్రమే ఏర్పడే విధంగా, ఈ వివాహ సందర్భాలలో అనేక క్రతువులచేత చూపులను సరిచేసెదరు. వీరిని చూసేవారికి దిష్టిదోషము కలుగకుండా బుగ్గకు చుక్క పెట్టెదరు. మొదటిచూపుచూసే సమయానికి మూహూర్తాన్ని నిర్ణయించెదరు.

<u>**అడ్డుతెర**</u> 21 గ్రహదోషాలు లేని సమయాన్ని లఘ్న శుద్ధిగా నిర్ణయించినదే శుభమూహూర్తం. తెల్లని వస్త్రము పై గణపతి స్వస్తిక్ 卐 శుభ గుర్తులను ఉంచబడిన వస్త్రమును అడ్డుతెర చెరసాల పట్టుకుని ఒకవైపు మంగళ వాయిద్యముల ముత్తైదువులు మంగళగీతాలు మరొక వైపు ఆలపిస్తుండాగాకి జీలకర్ర బెల్లం ఒకరి తలపై ఒకరు పెట్టుకుంటారు.

<u>**జీలకర్ర బెల్లం**</u> జీలకర్ర బెల్లం అనేది ఒక పాసిటివ్ ఎలక్ట్రిక్ ఛార్జర్. వధూవరులు పరస్పర ఆకర్షణకు లోను కావడానికి వేద ఋషులు దీనిని నిర్ణయించారు. వధూవరులు ఒకరినొకరు నేత్రదర్శనం చేసుకుంటూ ఒకరి తలపై ఒకరు ఈ జీలకర్ర బెల్లాన్ని పెట్టుకుంటారు. ఒకవైపు చూపుల కలయిక మరొకవైపు అనుబంధాన్ని ద్విగుణీకృతం. చైతన్యవంతపరిచే ఈ జీలకర్ర బెల్లం తలపై పెట్టుకుంటారు.



"మాంగల్యం తంతునానేన మమజీవన చేతునా
కంఠెబధ్నామి శుభగేత్వం జీవం శరదశ్శతమ్"

# 7. మాంగళ్యధారణ

వివాహ తంతులో మాంగళ్యధారణ ప్రధానమైనది. మేనత్త మేనమామ ప్రోలురాసి నాలుగు ధర్మాలను చూచించుటకు నాలుగు వైపుల 16 నుండి 18 ప్రొగుల దారాన్ని చుట్టెదరు. కన్యనుండి గృహిణి భాద్యతకు శ్రీకారం చేసే సూత్రధారణ ఇది. అయితే ఒకటి పుట్టింటి మంగళ సూత్రము మరొకటి మెట్టింటి మంగళ సూత్రము-1 పుట్టింటి మంగళసూత్రంలో ఆయువు, ఆరోగ్యము ఐశ్వర్యము ఉండును. రెండవది మెట్టినింటి మంగళసూత్రంలో సంతానము, సంపద సుఖము ఉండును. మంగళసూత్రధారణలో లఘ్నంతో, తలంబ్రాలతో కళ్యాణము సంభవించును. రెండు కుంటుంబాల కట్టుబాట్లను, భాద్యతలను వధువు తనపై పెట్టుకొని రెండు వంశాలకు వారధిగా సారధిగా నిరంతరము సంకేతన మిచ్చునదే మాంగళ్యధారణ. ఈ మంగళ సూత్రము పసుపు ధారము లేదా బంగారు తాడుతో తయారుచేయబడును. ఇందు పసుపు ధారము మనసుకు
ఉల్లాసము, శక్తిని పెంచును. మంగళసూత్రం ఉండే మెడలో హృదయాన్ని తాకుతుంది. రెండు కుటుంబముల గౌరవమును,ధర్మతులను గుర్తుచేస్తుంది.

భర్తను నారాయణ స్వరూపునిగా భావించి వారి అడుగు జాడలలో నడుచుటకు మంగళ సూత్రం సూచిస్తుంది.

**<u>మూడు ముళ్ళ బంధం :-</u>** దాంపత్య అనుబంధం మూడు ముళ్ళ బంధంతో కూడివుంది.

**<u>మొదటి ముడి :-</u>** శారీరక శృతిని సూచిస్తుంది. వీరిరువురూ ఈడూ జోడు ఉన్నారా లేదా? అనేది

**<u>రెండవ ముడి :-</u>**మానసిక శృతి వీరిరువురూ మానసికంగా శ్రుతిని కలపగలిగి ఉన్నారా లేదా? ఆశయాలలో,అభిరుచులలో, అలవాట్లలో, కోరికలలో ఇలాంటి విషయాలు

**<u>మూడవముడి :-</u>**సామాజిక శ్రుతి అందరితో కలిసిపోతూ శ్రుతికలుపుతూ జీవించడంలోని ఒడుపు తెలిసి ఉండాలి. ఈ మూడు కలిసివచ్చినపుడు మూడు ముళ్ళకు తగిన వాతావరణం ఏర్పడుతుంది. దాంపత్యమన్నది భౌతికమైనది మానసికమైనదే కాక ఆత్మపరమైనది. వరుడు వధువు మెడలో మూడుముళ్ళువేసిన తరువాత వధువు వెన్నుపూస ఆఖరిఎముక నరముపై వరుడు పసువుబొట్టు పెట్టును. ఆ స్పర్శ ద్వారా వధువు పట్లవశీకరణం జరుగుతుంది. ఎనలేని అభిమానం పెరుగుతుంది. తరువాత అందరు పసుపు అక్షితలతో వధువు వరులను ఆశీర్వదించదరు. వీటి ద్వారా శక్తి ఉద్భవిస్తుంది. సంతానం కొరకు, సుఖ: కొరకు, ఆనందమైన వైవాహిక జీవితము సిద్ధించాలని పసుపు అక్షింతలు వేస్తే అది సిద్ధిస్తుందని మహార్షుల ఉవాచ్చ.



"అతం శాంతి రస్తు! తుష్టిరస్తు, పుష్టిరస్తు, వృద్ధిరస్తు,
అభీష్టమస్తు ఈయుష్షు మస్తు, ఆరోగ్యమస్తు!"

# 8. తలంబ్రాలు

హిందూ వివాహ వేడుకలో తలంబ్రాలు అనే తంతు చాలా ముఖ్యమైనది. ఇందులో వరుడు సమాజ శ్రేయస్సును, కుటుంబ అభివృద్ధిని కాంక్షించే జ్ఞానవంతమైన సంతానాని అందివ్వమని దోసిలి ఎత్తి తలంబ్రాలు పోస్తాడు. అందుకు ఆమె తలవంచి వధువు ఆ సంతాన జీవన గమనానికి అవసరమైనటువంటి పాడి పంటలను సంమృద్ధిని అందించమంటూ వధువు తలంబ్రాలు పోస్తుంది. దానికి సమాధానంగా వరుడు నేను అందించే ఆర్థిక సంపదను అణకువగా సమయోచితగా వినియోగించమని తిరిగి తలంబ్రాలు పోస్తాడు. తరువాత వీరిరువురు త్యాగముతో అనురాగముతో, ధనముతో, సహజీవనము సాగిద్దామని బ్రతుకుభాద్యతను సమపాలుగా పంచుకుందామని ఒకరిపై ఒకరు వరుసగా తలంబ్రాలు పోసుకుంటారు. ఈ వేడుక చూపరులను ఎంతో ఆనందపరుస్తుంది. భారత సంస్కృతి, సాంప్రాదాయ సిద్ధమైన కుటుంబ అభివృద్ధిని పొందమని ప్రతీ కార్యానికి ఒక పవిత్రతను ఆస్వాదించి తనకనుగునంగా ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందే విధానాన్ని అందిస్తుంది. ఎందరో వేధ మూర్తులు, మహా యోగులు తపోఫలంగా సిద్ధించినది, ఈ పెళ్లి సాంప్రదాయాన్ని ఎవరు ఎన్ని విధాలుగా మార్చినా దాని స్వరూప స్వభావాలనే తెలుసుకుని మనదైన, మనకైన ఈ సత్సంప్రాదాయాన్ని ఎల్లప్పుడు బ్రతికించు కోవాలని ప్రతీ నూతన వధూవరులు దేవతాస్వరూపులేనని వేధాలు చెబుతున్నాయి.



# ౨. పుష్పగుచ్ఛము

వివాహమందు వధూవరులు లక్ష్మీనారాయణ స్వరూపులు, ఆది దంపతులు, దేవతలు, అలంకార ప్రియులు. అంగ అంగము ఆభరణాలతో అలంకరించుకుంటారు. అలాగే వధూవరులను కూడా అలంకరిస్తాము **"కంటే శభనార్థే"** కంఠము శోభించుట కొరకు పుష్పగుచ్ఛములు పరస్పరము వేసుకునెదరు. కంఠము చూట్టూవున్నా పూలగుచ్ఛము చక్కని సువాసన వధూవరులకు మానసిక ఉల్లాసము కలుగును చక్కని అందమిచ్చును. ఈ సమయంలో మొదటగా వధువు వరునికి పూలదండ వేయునపుడు వధువు తండ్రి చివరిగా ఈ వివాహము నీకు సమ్మతమేనా అని అడుగుతాడు అందుకు వధువు సిగ్గుపడుతూ, నవ్వుతూ వరుడికి పూలమాల వేసి తన ఇష్టాన్ని పై విధంగా తెలియ పరుస్తుంది.



# 10. బ్రహ్మ ముళ్ళు

తలంబ్రాలు కాగానే **'బ్రహ్మముళ్ళు'** (బ్రహ్మగ్రంధి) వేస్తారు. కంద, పసుపుకొమ్ము, ఖర్జూరపుకాయ, తాంబూలము, దక్షిణ వుంచి వధువు చీర చెఱగులో కడతారు.

**<u>కంద -</u>** సంతానికి సంకేతం. ఒకే చిన్న కంద ముక్కపాతితే అది, అలా తామర తంపరగా పాకిపోతుంది. అలాగే దంపతుల సంతానం వృద్ధి పొందాలనే ఆకాంక్ష దీనిలో వుంది.

పసుపుకొమ్ము శుభానికి సంకేతం, ఆరోగ్యానికి, వర్చస్‌కీ కూడా సంకేతం.

**ఖర్జూరం -** 'చెడని ఫలం' ఫలితం ఎల్లకాలమూ శాశ్వతముగా ఉండాలనేందుకు సంకేతం.

**తాంబూలం -** వేరు వేరు లక్షణాల రూపములో ఉండే ఆకు-వక్క సున్నంగా బంధువులంతా కలసి వుండాలనేందుకు తాంబూలం నిదర్శనం.

వరుడు తనవైపు వారంరదితోనూ సత్సంబంధాలు కలిగి, వధువు కూడా తనవైపు వారందరితోనూ సత్సంబంధాలను కలిగి, వధూవరులిద్దరూ ఇటు అటువైపు వాళ్ళతో సత్సంబంధాలను కలిగి ఉండాలన్న సూచనను అందించడమే అయితే వేరు వేరు గా కట్టిన రెండు చెఱగుల మూటలనీ కలిపి ఒకటిగా కట్టడం.

ఈ విధంగా బ్రహ్మముళ్ళు వేయబడిన నూతన వధూవరులు ఏడుగంటలు కలిసి ఉండుటవలన ఒకరి పై ఒకరికి ప్రేమ,అనురాగము, ఆత్మీయత, అభిమానములు ఏర్పడును.


JISHA

# 11. సప్తపది

వివాహంలో సప్తపది అనే ఘట్టము ముఖ్యమైనది. ఈ ఘట్టంలో వరుడు వధువుని ఓ సప్తపదా! అని పిలుస్తాడు. అంటే నాతో కలసి ఏడడుగులు నడిచిన దానా! అని భావం వధువరులు సప్తమహర్షుల యొక్క ఆశీస్సులు పొంది వారి మార్గ ధర్మనమును ఆదర్శంగా తీసుకొనుదురు.

సప్తపదులు: ఏడుమార్గములు

**మొదటి అడుగు :** ఈ అడుగు సత్యమునకు మార్గము.

**రెండవ అడుగు :** ఈ అడుగు ధర్మమమునకు మార్గము.

**మూడవ అడుగు :** ఈ అడుగు జ్ఞానమునకు మార్గము

**నాల్గవ అడుగు :** ఈ అడుగు సేవకు మార్గము

**ఐదవ అడుగు :** ఈ అడుగు నిర్మలమునకు మార్గము

**ఆరవ అడుగు :** ఈ అడుగు ముక్తికి మార్గము

**ఏడవ అడుగు :** ఆనంద మార్గము ల నడవవలెనని 7 అడుగులు వేసెదను ఈ ఏడుఅడుగుల ద్వారా విష్ణు సాన్నిధ్యమును ఈ నూతన వధూవరులు పొందెదరు.



# 12. అరుంధతీ నక్షత్ర దర్శనం

భారతీయ వివాహ సంప్రాదయంలో అరుంధతీ నక్షత్ర దర్శన ఘట్టం ముఖ్యమైనది. అయితే దూరంలో సూక్ష్మంగా ఉన్న నక్షత్రాన్ని చూడగలిగే కంటిచూపును భట్టి వ్యక్తి ఆయుష్షుని లెక్కకట్టేవారు. ఇదేకాకుండా అసలు రహస్యం మరొకటి ఉంది.

విశ్వామిత్రుడు ఒకసారి అరుంధతి భర్త అయిన విశిష్ఠుని శపించినపుడు వశిష్టుడు ఆ భాధకి తాళలేక జీవితం మీద విరక్తి చెంది నదిలో దూకి ఆత్మహత్యకి ప్రయత్నిస్తాడు అప్పుడు అరుంధతీ ఓదార్చి జీవితం మీద ఆశ కలిగించిన ఉత్తమ ఇల్లాలు. అంటే ఏదైనా తాత్కాలిక కష్టంవల్ల భర్త అటువంటి స్థితికి వస్తే ఈ అరుంధతీ వశిష్ఠులను గుర్తుంచుకొని అలాంటి ఓదార్పును పొంది వీరిరువురు సుఖంగా ఉండాలని ఆ వధూవరులకు భోధించడమే దీని భావం.

మరొక కథను గమనించినట్లతే ఉత్తరపు దిక్కున ఆకాశంలో సప్తఋషుల మండలంలో వశిష్టమహాఋషి ఒకరు అయితే ఈ వశిష్టుని అనే నక్షత్రమును ప్రక్కన మరొక నక్షత్రము మిణుకు మిణుకుమని నిరంతరం మెరుస్తు ఉంటుంది. ఆ నక్షత్రమే **"అరుంధతీ నక్షత్రము"**. వివాహ అనంతరము నూతన వధువరులకు పురోహితులు ఈ అరుంధతి నక్షదర్శనము చేయించెదరు. దీనివలన వీరి దాంపత్య జీవితాంతము ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా నిరంతరము కలిసి మెలసి ఉండుటకు ఈ అరుంధతి నక్షత్రదర్శనం ఆశీస్సులు నూతన వధువరులు పొందెదరు.



www.shutterstock.com · 30212209

# 13. విందు

**"అన్నదానం సర్వత్రశుభం"** గృహప్రవేశములకు, వివాహములకు, పితృకార్యములకు అందరిని ఆహ్వానించి అన్నదానం (విందు) ఇవ్వడం ఆనవాయితీ. ఇందులో ఒక ఆంతర్యము ఏమనగా కడుపు నిండా భోజనము ఆరగించిన వారు, భోజనము పెట్టిన వారిని సహజంగా ఆశీర్వదించదరు. మానవ సంబంధములలో ఏకారణము చేతనైనా  బేధాభిప్రాయములు ఏర్పడి వాటిద్వారా ఈర్ష్య, ద్వేషాలు, కోపాలు కలిగియున్న వారిని ఈ విందు కార్యక్రమమునకు తప్పక పిలువ వలెను, అట్టివారికి ఆ చెడు భావనలు తొలగి ప్రేమానురాగాలు కలుగుతాయి.

ఈ విందు కార్యక్రమంలో పసుపు, పులుపు కలిసిన పులిహోర, సున్నుండలు, బూరెలు, అరిసెలు మొదలగు వంటకాలు తప్పని సరి. ఈ విధంగా ప్రతిఒక్కరిని గౌరవ మర్యాదలతో కడుపునిండా భోజనము పెట్టి తాబూంలము ఇవ్వవలెను.

ఆకులు, సున్నము వక్క కలిసిన తాంబూలము (పాన్) ఇచ్చినపుడే సంపూర్ణభోజనముగా పరిగణించబడును. సున్నము, తమలపాకు ఈ రెండు భోజనమును త్వరగా జీర్ణము చేయును అందుకే విందులో ఈ తాంబూలానికి ప్రాశిస్త్యము. తాంబూలము వేసుకున్న నాలుక ఎర్రగా పండుటవలన అది ప్రేమను చూచిస్తుంది. కడుపు నిండా తిన్నవారి ఆత్మ తృప్తి చెందుతుంది. వారివాక్కులో శక్తి వస్తుంది తద్వారా వారి ఆశీర్వాదము వధువు వరులకు సుఖము, సంతానము సౌభాగ్యము సిద్ధిస్తాయి.


©Michael Yan



# 14. అప్పగింతలు

వివాహ ఘట్టంలో చివరి వేడుక అప్పగింతలు. ఈ అప్పగింతల సమయంలో వధువు తల్లి, దండ్రులు, వరుని తల్లిదండ్రులకు, తాత నాయనమ్మలకు, మేనమామ మేనత్తలకు, పెదనాన్న పెద్ధమ్మలకు ఈ వధువును అప్పగించడం జరుగుతుంది.

కన్యాదానంలో వధువు తల్లిదండ్రులు వరునికి కాళ్ళు కడిగి వధువును వరునికి అప్పగించేదరు. అయితే ఇక్కడ మాత్రం తల్లిదండ్రులకు కుటుంబ ఇత్యాధి పెద్దలకు అప్పగించడం జరుగుతుంది. ఎందుకంటే అదనంగా అమ్మాయి యోగాక్షేమాలు చూచుదురుగనుక ఇప్పటివరకు ఎంతో సంతోషంగా వివాహ కార్యక్రమం జరిపించుకున్న వధువు ఈ చివరి అప్పగింతల ఘట్టంలో పుట్టింటిని విడిచి వెలుతున్నందుకు భాదపడుతూ, కన్నీళ్లు విడుస్తుంది. ఏది ఏమైనా ఆడపిల్ల ఆడపిల్లేకదా! అంటే ఆడపిల్ల ఎప్పటికైనా అత్తవారింటికి వెళ్లవలిసినదే కదా అనిదీని అర్థము.

చివరగా తల్లిదండ్రులు కుటుంబ ఇత్యాది పెద్దలు మరియు పురోహితులు అక్షింతలు వేసి ఆశీర్వదించి అత్తవారింటికి సాగనంపెదరు. అయితే ఆనాటినుండి వధువు తన పుట్టింటిపేరును విడిచిపెట్టి మెట్టింటి పేరును మోయుటకు బయలుదేరి వెళుతుంది.